Registered No. HSE/49. [Price : Rs.2.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 44] AMARAVATI, WEDNESDAY, 27th SEPTEMBER 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 27th September, 2023.

## L.A. BILL No. 44 of 2023.

**A BILL TO ENSURE FINANCIAL SECURITY AND WELFARE OF THE GOVERNMENT EMPLOYEES SUBSCRIBED TO THE NATIONAL PENSION SYSTEM BY IMPLEMENTING A GUARANTEED PENSION SYSTEM, WHILE ALSO ENSURING FISCAL SUSTAINABILITY AND INTER- GENERATIONAL EQUITY AND FOR MATTERS CONNECTED THEREWITH OR INCIDENTAL THERETO.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-fourth year of the Republic of India as follows:-

### CHAPTER-I
### PRELIMINARY

Short title, extent and commencement.

1. (1) This Act maybe called the Andhra Pradesh Guaranteed Pension System Act, 2023.

(2) It shall extend to all the employees who are recruited on or after 1-9-2004 and whose pay and allowances are drawn from the Consolidated Fund of the State, including all the tiers of all

the Rural and Urban Local Bodies, Universities etc., and have opted to subscribe to the Andhra Pradesh Guaranteed Pension System.

(3) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

Definitions.

2. In this Act, unless the context otherwise requires.

(1) "Andhra Pradesh Guaranteed Pension System (APGPS) means the pension system that offers the benefits referred to in Chapter-II of this Act;

(2) "Accumulated Pension Corpus" means the monetary value of the pension investments accumulated in the individual pension account of a subscriber under the National Pension System;

(3) "Annuity Service Provider (ASP)" means an IRDA registered insurance company empanelled by PFRDA for providing annuity services to NPS subscribers upon their exit from the system;

(4) "Annuity Component" means the amount of monthly annuity payable under NPS by the Annuity Service Provider, to the APGPS Subscriber upon retirement;

(5) "Annuity Plan" means the annuity product purchased by the APGPS Subscriber upon retirement as specified in the rules framed under this Act;

(6) "APGPS Subscriber" means the employee who registers to avail the benefits defined under the Andhra Pradesh Guaranteed Pension System;

(7) "Health Care Scheme" means the scheme implemented by the Government of Andhra Pradesh as defined in the relevant orders for retired APGPS Subscribers.

(8) "Government" means the Government of Andhra Pradesh;

(9) "Guaranteed Pension" means the amount of total monthly pension receivable by the APGPS subscriber upon retirement and which comprises of the Annuity Component and the Top-up Component as specified under this Act;

(10) "Individual Pension Account" means the account of an NPS Subscriber, executed by a contract setting out the terms and conditions under the National Pension System;

(11) "Last Pay Drawn" means the monthly basic pay drawn by the employee at the time of retirement from service;

(12) "Medical Invalidation" means the physical or mental infirmity due to which a Government employee is declared by a competent authority as permanently incapacitated for continuing in public service, as defined in the relevant orders;

(13) "Minimum Pension" means the minimum monthly pension amount specified under this Act.

(14) "National Pension System (NPS)" means the contributory pension system referred to in section 20 of the Pension Fund Regulatory and Development Authority Act, 2013, whereby contributions from a subscriber are collected and accumulated in an individual pension account using a system of points of presence, a Central Recordkeeping Agency and pension funds as may be specified by regulations by Pension Fund Regulatory and Development Authority;

(15) "NPS Subscriber" means the employee who joins service with the Government on or after 1-9-2004 and who subscribes to a scheme of a Pension fund under National Pension System;

(16) "Pension Fund Regulatory and Development Authority (PFRDA)" means the Pension Fund Regulatory and Development Authority established under the Pension Fund Regulatory and Development Authority Act, 2013;

(17) Prescribed means prescribed by the rules made by the Government under this Act;

(18) "Qualifying Service" means the service rendered by an employee, which commences from the date he/she takes charge of the post to which he/she is first appointed substantively and which concludes upon his/her retirement, subject to conditions prescribed in this Act and the rules to be framed from time to time;

(19) "Spouse" means the husband or wife of the APGPS Subscriber mentioned in the service register, surviving as on the date of retirement and mentioned as spouse in the annuity plan purchased by the APGPS Subscriber;

(20) "Spouse Pension" means the Guaranteed Pension receivable by the Spouse of the retired APGPS Subscriber upon his/her demise, as per the rules notified under this Act;

(21) "Superannuation" means the retirement on attaining the age of superannuation as notified by the Government from time to time;

(22) "Top-up Component" means the amount receivable by the APGPS Subscriber under the Guaranteed Pension System, so that the APGPS Subscriber receives Guaranteed Pension as specified under this Act;

(23) "Withdrawal" means the permissible withdrawal from accumulated pension corpus as per the applicable provisions of relevant Rules.

## CHAPTER-II

## THE ANDHRA PRADESH GUARANTEED PENSION SYSTEM (APGPS)

Benefits of APGPS.

3. The APGPS Subscriber shall be guaranteed the following benefits under this Act, subject to the provisions of sub-section (4) of Section 6.

(1) Top-up amount to ensure a monthly Guaranteed Pension at the rate of fifty percent (50%) of the last drawn basic pay, in case of a shortfall in the annuity received by the retired APGPS Subscriber.

(2) Top-up amount to ensure a monthly spouse pension at the rate of sixty percent (60%) of the Guaranteed Pension, in case of a shortfall in the annuity received by the spouse of the deceased APGPS Subscriber.

(3) Cost of Living Adjustment on the last drawn basic pay as per inflation adjusted dearness relief, as per the rules notified under this Act.

(4) Top-up amount to ensure a monthly minimum Guaranteed Pension of Rs. 10,000/- in case of short fall in the annuity received by the APGPS subscriber.

(5) Providing a health care scheme for the retired APGPS subscribers.

4. (1) The APGPS Subscriber shall become eligible to receive the benefits under the Guaranteed Pension System subject to sub-section (3) of Section 6 and the following conditions: Conditions of Eligibility for Availing Benefits under APGPS.

(a) Rendering of a minimum of ten (10) years of qualifying service, if retiring on superannuation.

(b) Rendering of a minimum of twenty (20) years of qualifying service, if retiring from service on voluntary retirement.

(c) Rendering of a minimum of thirty three (33) years of qualifying service, if retired by the Government in the public interest.

(d) Rendering of a minimum of ten (10) years of qualifying service, if retiring from service on Medical Invalidation.

(2) The APGPS Subscriber shall not be entitled to the benefits of APGPS in the following situations.

(a) Retired from service due to resignation.

(b) Dismissal from service, removal from service and compulsory retirement arising from Disciplinary action.

(3) If there are any Disciplinary or Judicial proceedings pending against the APGPS Subscriber at the time of retirement, the benefits specified under Section 3 shall become payable only after conclusion of the Disciplinary / Judicial proceedings, as per the rules notified under this Act.

(4) In case the APGPS Subscriber dies while in service, the conferment of benefits shall be as prescribed under the rules.

5. (1) The existing NPS Subscribers shall exercise the option to subscribe to APGPS within the period as prescribed under the rules. Registration into APGPS.

(2) Employees who join service after notification of this Act shall exercise the option to subscribe to the APGPS at the time of joining the service.

(3) The detailed process and procedure for APGPS Registration shall be detailed in the Rules notified under this Act.

(4) Subscribing to APGPS shall not affect in any way, the monthly contributions made to the NPS by the employees and the employer as per the relevant Rules and executive instructions in force.

Amount of Guaranteed Pension.

6. (1) Upon retirement of the employee, the purchase of the annuity plan from an Annuity Service Provider shall be made in accordance with the rules notified under this Act, duly utilizing the accumulated pension corpus in the individual pension account.

(2) The Guaranteed Pension shall consist of the Annuity Component and the Top-up Component as specified below:

(a) The Annuity Component is the annuity receivable by the APGPS Subscriber based on the annuity plan selected as per sub-section (1) of Section 6 above.

(b) Top-up Component is the amount receivable by the APGPS Subscriber, if any, so that the Subscriber receives Guaranteed Pension as specified under this Act.

(3) Calculation of Guaranteed Pension and the Top- up Component shall be as prescribed in the rules notified under this Act.

(4) The part withdrawals and the final withdrawal made by the APGPS Subscriber shall result in a proportional reduction in the Guaranteed Pension as prescribed in the rules notified under this Act.

(5) It shall be competent for the Government to withhold or withdraw the Top Up component or a part therefrom, in accordance with the prescribed rules.

Spouse Pension upon death of the retired APGPS Subscriber.

7. (1) In the case of death of the retired APGPS Subscriber, the spouse shall receive Spouse Pension at the rate of sixty (60%) of the Guaranteed Pension, consisting of the Annuity Component and the Top- up Component as specified below:

(a) The Annuity Component is the annuity receivable by the spouse based on the annuity plan selected by the APGPS Subscriber as per sub-section (1) of Section 6 above.

(b) Top-up Component is the amount receivable by the spouse, so that he/she receives the Spouse Pension as specified under this Act.

(2) The process, procedure and conditions for determination, processing, sanction, authorization and disbursal of the Spouse Pension shall be governed by the prescribed rules.

Amount of Guaranteed Pension.

8. (1) The authorities concerned with registration, processing, sanction, authorizing and disbursement of the benefits to the APGPS subscribers under this Act shall be prescribed under the rules.

(2) The Government shall designate an office to perform the functions of recordkeeping, accounting, administration and grievance redress for APGPS subscribers. The detailed processes and procedures in this regard shall be prescribed in the Rules.

## CHAPTER-III
## MISCELLANEOUS

Power to make Rules.

9. (1) Subject to the provisions of this Act, the Government may, by notification in the official Gazette, make Rules detailing the operationalization of APGPS and to achieve the purpose of this Act.

(2) In particular and without prejudice to the generality of the foregoing power, such rules may provide for all or any of and not limited to the following matters, with reference to APGPS, namely,-

(a) Conditions pertaining to reckoning of qualifying service,

(b) Conditions governing various retirement situations, including death, and the entitlements thereof,

(c) Conditions governing the purchase of annuity plan,

(d) Cessation of the Top-up Component,

(e) Employment after retirement,

(f) Top-up Component subject to future good conduct,

(g) Withholding or withdrawing Top-up Component,

(h) Grievance redress mechanism for APGPS subscribers.

Power to remove difficulties.

**10.** (1) If any difficulty arises in giving effect to the provisions of this Act, the Government of Andhra Pradesh may, by order published in the official Gazette, make such provisions, not inconsistent with the provisions of this Act, as appear to it to be necessary or expedient for removing the difficulty:

Provided that no order shall be made under this section after the expiry of three (3) years from the commencement of this Act.

(2) Every order made under this section shall be laid, as soon as may be after it is made, before the State Legislature.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Council of Ministers has, vide the Council Resolution Number 198/2023 dated 7th June 2023, resolved to implement the Andhra Pradesh Guaranteed Pension System (APGPS) and inter alia to introduce the Bill in the State Legislature.

There is a long pending demand of the employees of the State Government to review the Contributory Pension Scheme and examine the demands for the old pension scheme.

The APGPS has been formulated after several consultations at various levels with all the stakeholders since the subject matter pertains to the pension to be made applicable to lakhs of employees governed by this Act, the matter needs immediate resolution so as to secure clarity on the subject matter in implementation of the Resolution dated 7th June 2023 and subsequent resolutions of the Council of Ministers.

This Bill seeks to give effect to the above decisions

**BUGGANA RAJENDRANATH**
**Hon'ble Minister for Finance & Planning,**
**Commercial Taxes, Skill Development &**
**Training and Legislative Affairs**

## FINANCIAL MEMORANDUM

It is proposed to bring the Andhra Pradesh Guaranteed Pension System Bill, 2023 which will have estimated financial implications of Rs.2,500 Crores (approx.) by 2040. However, the financial implication is contingent on and likely to vary based on the prevailing market conditions, return on corpus, salary growth rate, employee retirements, etc. among other variable factors.

**BUGGANA RAJENDRANATH**
**Hon'ble Minister for Finance & Planning,**
**Commercial Taxes, Skill Development &**
**Training and Legislative Affairs**

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1(3), 2(17), 2(18), 4(4), 5(1), 5(2), 6(3), 6(4), 6(5), 7(2), 8(1), 8(2) and 9(1) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

BUGGANA RAJENDRANATH
**Hon'ble Minister for Finance & Planning, Commercial Taxes, Skill Development & Training and Legislative Affairs**

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Guaranteed Pension System Bill, 2023, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

BUGGANA RAJENDRANATH
**Hon'ble Minister for Finance & Planning, Commercial Taxes, Skill Development & Training and Legislative Affairs**

Dr. P.P.K. RAMACHARYULU,
**Secretary General to State Legislature.**

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, సెప్టెంబర్ నెల, 27 వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 44 వ శాసనసభ బిల్లు

హామీ పింఛను విధానమును అమలుచేయుట ద్వారా జాతీయ పింఛను విధానమునకు సభ్యత్వమును పొందిన ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక భద్రత మరియు సంక్షేమం అందేటట్లు చూడడానికి మరియు ఆర్థిక సుస్థిరత మరియు అంతర-తరాల సమానత్వమును కూడా ఉండేటట్లు చూచుటకు మరియు అందుకు సంబంధించిన లేదా దానికి అనుషంగికమైన విషయముల కొరకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

### అధ్యాయము - I
### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ హామీ పింఛను విధాన చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది 1-9-2004వ తేదీన లేదా అటు పిమ్మట నియమించబడి, గ్రామీణ మరియు పట్టణ స్థానిక సంస్థలు, విశ్వవిద్యాలయములు మొదలగు వాటితో సహా రాష్ట్ర సంచిత నిధి నుండి జీత భత్యములు పొందుతూ మరియు ఆంధ్రప్రదేశ్ హామీ పింఛను విధానమును ఎంచుకొనినట్టి ఉద్యోగులందరికీ విస్తరించును.

(3) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,- నిర్వచనములు.

(1) "ఆంధ్రప్రదేశ్ హామీ పింఛను విధానము (ఏపిజిపిఎస్)" అనగా ఈ చట్టములోని అధ్యాయము-IIలో పేర్కొనిన ప్రయోజనములను ఇవ్వజూపు పింఛను విధానము అని అర్థము;

(2) "జమ చేయబడిన పింఛను కార్పస్" అనగా జాతీయ పింఛను విధానము క్రింద చందాదారు వ్యక్తిగత పింఛను ఖాతాలో జమ చేయబడిన పింఛను పెట్టుబడుల ద్రవ్య విలువ అని అర్థము;

(3) "వార్షిక సేవా ప్రదాత (ఏఎస్‌పి)" అనగా ఈ విధానము నుండి ఎన్‌పిఎస్ చందాదారులు నిష్క్రమించిన తరువాత వారికి వార్షిక సేవలను అందించుట కొరకు పిఎఫ్ఆర్‌డిఏచే జాబితా నుండి ఎంపిక చేయబడిన ఐఆర్‌డిఏ రిజిస్టర్డ్ బీమా కంపెనీ అని అర్థము;

(4) "వార్షిక మొత్తము భాగం" అనగా పదవీ విరమణ తరువాత ఏపిజిపిఎస్ చందాదారుకు వార్షిక మొత్తము సేవా ప్రదాత ద్వారా ఎన్‌పిఎస్ క్రింద నెలవారీ చెల్లించదగు వార్షిక మొత్తము అని అర్థము;

(5) "వార్షిక మొత్తము ప్రణాళిక" అనగా ఈ చట్టము క్రింద రూపొందించిన నియమములలో నిర్దిష్టపరచినట్లుగా పదవీ విరమణ తరువాత ఏపిజిపిఎస్ చందాదారునిచే కొనుగోలు చేయబడిన వార్షిక మొత్తము ఉత్పత్తి అని అర్థము;

(6) "ఏపిజిపిఎస్ చందాదారుడు" అనగా ఆంధ్రప్రదేశ్ హామీ పింఛను విధానం క్రింద నిర్వచించిన ప్రయోజనాలను వినియోగించుకొనుటకు రిజిష్టరు చేసుకొను ఉద్యోగి అని అర్థము,

(7) "ఆరోగ్య సంరక్షణా పథకము" అనగా సంబంధిత ఉత్తరువులలో నిర్వచించినట్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే పదవీ విరమణ చెందిన ఏపిజిపిఎస్ చందాదారులకు అమలుచేయబడిన పథకము అని అర్థము.

(8) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అని అర్థము.

(9) "హామీ పింఛను" అనగా పదవీ విరమణ తరువాత ఏపిజిపిఎస్ చందాదారు పొందదగు నెలవారీ మొత్తం పింఛను అని అర్థము మరియు ఇందులో ఈ చట్టము క్రింద నిర్దేశించినట్లుగా వార్షిక మొత్తము భాగము మరియు టాప్-అప్ భాగము చేరివుంటాయి.

(10) "వ్యక్తిగత పింఛను ఖాతా" అనగా జాతీయ పింఛను విధానం క్రింద నిబంధనలు మరియు షరతులను ఏర్పాటు చేస్తూ ఒక కాంట్రాక్ట్ ద్వారా నిర్వహించిన ఎన్‌పిఎస్ చందాదారు యొక్క ఖాతా అని అర్థము.

(11) "డ్రా చేయబడిన చివరి వేతనము" అనగా సర్వీసు నుండి పదవీ విరమణ సమయంలో ఉద్యోగి పొందిన నెలవారీ మూల వేతనము అని అర్థము.

(12) "వైద్యపరమైన అశక్తత" అనగా శారీరకమైన లేదా మానసిక దుర్బలత కారణంగా, సంబంధిత ఉత్తరువులలో నిర్వచించినట్లుగా పబ్లిక్ సర్వీసులో కొనసాగుటకు శాశ్వతంగా అశక్తులైనట్లుగా సమర్థ ప్రాధికారిచే ఒక ప్రభుత్వ ఉద్యోగి ప్రకటించబడినప్పుడు,

(13) "కనీస పింఛను" అనగా ఈ చట్టము క్రింద నిర్దిష్టపరచిన నెలవారీ కనీస పింఛను మొత్తము అని అర్థము.

(14) "జాతీయ పింఛను విధానము (ఎన్‌పిఎస్)" అనగా పింఛను నిధి నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార చట్టము, 2013లోని 20వ పరిచ్ఛేదములో పేర్కొనినట్టి చందా పింఛను విధానము అని అర్థము. దీని ద్వారా పింఛను నిధి నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థచే నిబంధనల ద్వారా నిర్దిష్టపరచబడునట్టి ఉనికి పాయింట్ల విధానమును, కేంద్ర రికార్డు కీపింగ్ ఏజెన్సీ మరియు పింఛను నిధులను ఉపయోగిస్తూ ఒక వ్యక్తిగత పింఛను ఖాతాలో చందాదారు నుండి చందాలు సేకరించబడి మరియు జమచేయబడును.

(15) "ఎన్‌పిఎస్ చందాదారు" అనగా 1-9-2004వ తేదీన లేదా అటు పిమ్మట ప్రభుత్వ సర్వీసులో చేరి జాతీయ పింఛను విధానము క్రింద ఒక పింఛను నిధి యొక్క పథకానికి చందా ఇచ్చు ఉద్యోగి అని అర్థము.

(16) "పింఛను నిధి నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థ (పిఎఫ్ఆర్‌డిఏ)" అనగా పింఛను నిధి నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2013 క్రింద ఏర్పాటు చేయబడిన పింఛను నిధి నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థ అని అర్థము,

(17) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద ప్రభుత్వముచే చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడినట్టి అని అర్థము;

(18) "అర్హమైన సర్వీసు" అనగా ఒక ఉద్యోగిచే అందించబడిన సేవ అని అర్థము. ఈ చట్టము మరియు ఆయా సమయములలో రూపొందించబడిన నియమములలో విహితపరచబడిన షరతులకు లోబడి అతను/ఆమె మొదటిసారిగా శాశ్వతంగా నియమించబడి మరియు అతను/ఆమె పదవీ విరమణతో ముగియునట్టి పదవిని అతను/ఆమె చేపట్టిన తేదీ నుండి ఇది ప్రారంభమగును;

(19) "జీవిత భాగస్వామి" అనగా సర్వీసు రిజిష్టర్‌లో పేర్కొనబడి, పదవీ విరమణ తేదీ నాటికి జీవించి ఉండి మరియు ఏపిజిపిఎస్ చందాదారు కొనుగోలు చేసిన వార్షిక మొత్తము ప్రణాళికలో జీవిత భాగస్వామిగా పేర్కొనబడినట్టి ఏపిజిపిఎస్ చందాదారు భర్త లేక భార్య అని అర్థము;

(20) "జీవిత భాగస్వామి పింఛను" అనగా ఈ చట్టము క్రింద అధిసూచించబడిన నియమముల ప్రకారం పదవీ విరమణ చేసిన ఏపిజిపిఎస్ చందాదారు మరణించిన తరువాత అతని/ఆమె జీవిత భాగస్వామి పొందదగు హామీ పింఛను అని అర్థము;

(21) "ఉద్యోగ విరమణ వయస్సు" అనగా ఆయా సమయములలో ప్రభుత్వముచే అధిసూచించబడినట్లుగా పదవీ విరమణ వయస్సును చేరిన మీదట పదవీ విరమణ చేయుట అని అర్థము;

(22) "టాప్-అప్ భాగము" అనగా హామీ పింఛను విధానం క్రింద ఏపిజిపిఎస్ చందాదారు పొందదగు మొత్తము అని అర్థము. దీని వలన ఏపిజిపిఎస్ చందాదారు ఈ చట్టము క్రింద నిర్దిష్టపరచినట్లుగా హామీ పింఛనును పొందగలరు;

(23) "ఉపసంహరణ" అనగా సంబంధిత నియమముల యొక్క వర్తించదగు నిబంధనల ప్రకారం జమ చేయబడిన పింఛను కార్పస్ నుండి అనుమతించదగు ఉపసంహరణ అని అర్థము.

## అధ్యాయము – II

## ఆంధ్రప్రదేశ్ హామీ పింఛను విధానము (ఏపిజిపిఎస్)

3. ఏపిజిపిఎస్ చందాదారు, 6వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (4)లోని నిబంధనలకు లోబడి ఈ చట్టము క్రింద ఈ క్రింది ప్రయోజనాలకు హామీ ఇవ్వబడవలెను. ఏపిజిపిఎస్ ప్రయోజనములు.

(1) పదవీ విరమణ చేసిన ఏపిజిపిఎస్ చందాదారు పొందిన వార్షిక మొత్తంలో తగ్గుదల ఉన్న సందర్భంలో చివరిగా డ్రా చేసిన మూల వేతనంలో యాభై శాతం (50%) చొప్పున నెలవారీ హామీ పింఛను ఉండేలా చూడటానికై టాప్-అప్ మొత్తము.

(2) మరణించిన ఏపిజిపిఎస్ చందాదారు జీవిత భాగస్వామి పొందిన వార్షిక మొత్తంలో

తగ్గుదల ఉన్నయెడల హామీ పింఛనులో అరవై శాతం (60%) చొప్పున నెలవారీ జీవిత భాగస్వామి పింఛను ఉండేలా చూడటానికిగాను టాప్-అప్ మొత్తం.

(3) ఈ చట్టము క్రింద అధిసూచించబడిన నియమముల ప్రకారం, ద్రవ్యోల్బణం ప్రకారంగా సర్దుబాటు చేయబడిన కరువు సహాయం చివరిగా డ్రా చేసిన మూల వేతనంపై జీవన వ్యయ సర్దుబాటు.

(4) ఏపిజిపిఎస్ చందాదారు స్వీకరించిన వార్షిక మొత్తంలో ఏదైనా తగ్గుదల ఉన్న సందర్భంలో రూ.10,000/- టాప్-అప్ మొత్తాన్ని నెలవారీ కనీస హామీ పింఛనుగా ఉండేటట్లు చూడటం.

(5) పదవీ విరమణ పొందిన ఏపిజిపిఎస్ చందాదారులకు ఆరోగ్య సంరక్షణ పథకాన్ని కల్పించడం.

ఏపిజిపిఎస్ క్రింద ప్రయోజనాలను వినియోగించుట కొరకు అర్హత షరతులు.

4. (1) ఏపిజిపిఎస్ చందాదారు, 6వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (3) మరియు ఈ క్రింది షరతులకు లోబడి హామీ పింఛను విధానము క్రింద ప్రయోజనములను పొందుటకు అర్హులై ఉండవలెను.

(ఎ) పదవీ విరమణ వయస్సుపై, పదవీ విరమణ చేయుచున్నట్లయితే, కనీసం పది (10) సంవత్సరముల అర్హత సర్వీసు చేయుట.

(బి) స్వచ్ఛంద పదవీ విరమణపై సర్వీసు నుండి పదవీ విరమణ చేసినపుడు కనీసం ఇరవై (20) సంవత్సరముల అర్హత సర్వీసు చేయుట.

(సి) ప్రజా ప్రయోజనము దృష్ట్యా ప్రభుత్వముచే పదవీ విరమణ చేయించబడినచో కనీసం ముప్పైమూడు (33) సంవత్సరముల అర్హత సర్వీసు చేయుట.

(డి) అశక్తత వలన వైద్యపరంగా సర్వీసు నుండి పదవీ విరమణ చేసినచో, కనీసం పది (10) సంవత్సరముల అర్హత సర్వీసు చేయుట.

(2) ఏపిజిపిఎస్ చందాదారు, ఈ క్రింది పరిస్థితులలో ఏపిజిపిఎస్ ప్రయోజనములకు అర్హత కలిగి ఉండరు.

(ఎ) రాజీనామా చేసిన కారణంగా సర్వీసు నుండి పదవీ విరమణ చేయుట.

(బి) సర్వీసు నుండి బర్తరఫ్ చేయబడుట, సర్వీసు నుండి తొలగించబడుట మరియు క్రమశిక్షణా చర్య నుండి ఉత్పన్నమయిన నిర్బంధ పదవీ విరమణ.

(3) పదవీ విరమణ సమయంలో ఏపిజిపిఎస్ చందాదారునిపై ఏదేని క్రమశిక్షణ లేదా న్యాయిక ప్రొసిడింగులు పెండింగుగా ఉన్నచో 3వ పరిచ్ఛేదము క్రింద నిర్ధిష్టపరచిన ప్రయోజనాలు ఈ చట్టము క్రింద అధిసూచించిన నియమాల ప్రకారం క్రమశిక్షణ/న్యాయిక ప్రొసీడింగులు ముగిసిన తరువాత మాత్రమే చెల్లించబడవలెను.

(4) సర్వీసులో ఉండగా ఏపిజిపిఎస్ చందాదారు మరణించిన సందర్భములో నియమముల క్రింద విహితపరచబడినట్లుగా ప్రయోజనాలను సమకూర్చవలెను.

5. (1) ప్రస్తుతమున్న ఎన్‌పిఎస్ చందాదారులు, నియమముల క్రింద విహితపరచబడినట్టి కాలావధిలోగా ఏపిజిపిఎస్ సభ్యత్వమునకు ఐచ్ఛికమును వినియోగించుకోవలెను. ఏపిజిపిఎస్ లోనికి రిజిస్ట్రేషను.

(2) ఈ చట్టపు అధిసూచన తరువాత సర్వీసులో చేరిన ఉద్యోగులు సర్వీసులోనికి చేరు సమయంలో ఏపిజిపిఎస్ సభ్యత్వమునకు ఐచ్ఛికమును వినియోగించుకోవలెను.

(3) ఈ చట్టము క్రింద అధిసూచించిన నియమములలో, ఏపిజిపిఎస్ రిజిస్ట్రేషను కొరకు సవివరమైన ప్రక్రియను మరియు కార్యవిధానమును వివరించవలెను.

(4) ఏపిజిపిఎస్‌నకు సభ్యత్వమును కలిగివుండుట, అమలులో ఉన్న సంబంధిత నియమములు మరియు కార్యనిర్వాహక ఆదేశాల ప్రకారం ఉద్యోగులు మరియు యజమానిచే ఎన్‌పిఎస్‌నకు చేసిన నెలవారీ చందాలకు ఏ విధంగానూ ప్రభావితం చేయరాదు.

6. (1) ఉద్యోగి పదవీ విరమణ చేసిన మీదట వార్షిక సేవా ప్రదాత నుండి వార్షిక మొత్తము ప్రణాళిక కొనుగోలు, వ్యక్తిగత పింఛను ఖాతాలో జమ చేయబడిన పింఛను కార్పస్‌ను సరైన విధంగా వినియోగించుకొనుచూ, ఈ చట్టము క్రింద అధిసూచించిన నియమముల ననుసరించి చేయబడవలెను. హామీ పింఛను మొత్తము.

(2) హామీ పింఛను క్రింద నిర్దిష్టపరచినట్లుగా వార్షిక మొత్తము భాగము మరియు టాప్-అప్ భాగములను కలిగి ఉండవలెను.

(ఎ) వార్షిక మొత్తము భాగముపై 6వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1) ప్రకారము ఎంపిక చేసిన వార్షిక మొత్తము ప్రణాళికపై ఆధారపడి ఏపిజిపిఎస్ చందాదారు పొందదగు వార్షిక మొత్తంగా ఉంటుంది.

(బి) టాప్-అప్ భాగము ఏపిజిపిఎస్ చందాదారు ఎవరైనా ఉంటే అట్టి చందాదారు పొందదగు మొత్తంగా ఉంటుంది. అందుచేత, సదరు చందాదారు ఈ చట్టము క్రింద నిర్దిష్టపరచబడిన హామీ పింఛన్‌ను పొందుదురు.

(3) హామీ పింఛను మరియు టాప్-అప్ భాగము లెక్కించుట ఈ చట్టము క్రింద అధిసూచించిన నియమములలో విహితపరచబడినట్లుగా ఉండవలెను.

(4) ఏపిజిపిఎస్ చందాదారు చేసిన పాక్షిక ఉపసంహరణలు మరియు తుది ఉపసంహరణ ఈ చట్టము క్రింద అధిసూచించిన నియమములలో విహితపరచబడినట్లుగా హామీ పింఛనులో దామాషా తగ్గింపుకు దారి తీస్తుంది.

(5) విహితపరచిన నియమముల ననుసరించి టాప్-అప్ భాగమును లేదా అందులో కొంత భాగాన్ని నిలిపివేయుటకు లేదా ఉపసంహరించుకొనుటకు ప్రభుత్వము అర్హత కలిగివుండును.

పదవీ విరమణ చేసిన ఏపిజిపిఎస్ చందాదారు మరణించిన తరువాత జీవిత భాగస్వామి పింఛను.

7. (1) పదవీ విరమణ చేసి ఏపిజిపిఎస్ చందాదారు మరణించిన సందర్భములో జీవిత భాగస్వామి దిగువ నిర్దిష్టపరచినట్లుగా వార్షిక మొత్తము భాగము మరియు టాప్-అప్ భాగముతో కూడిన హామీ పింఛనులో అరవై శాతం (60%) చొప్పున జీవిత భాగస్వామి పింఛనును పొందవలెను.

(ఎ) వార్షిక మొత్తము భాగము, పై 6వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1) ప్రకారము ఏపిజిపిఎస్ చందాదారు ఎంపిక చేసుకొనిన వార్షిక మొత్తము ప్రణాళికపై ఆధారపడి జీవిత భాగస్వామి పొందదగు వార్షిక మొత్తంగా ఉండును.

(బి) టాప్-అప్ భాగము, జీవిత భాగస్వామి పొందదగు మొత్తముగా ఉండును, అందుచేత ఈ చట్టము క్రింద నిర్దిష్టపరచినట్లుగా జీవిత భాగస్వామి పింఛనును అతను/ఆమె పొందుదురు.

(2) జీవిత భాగస్వామి పింఛను, ప్రక్రియ, కార్యవిధానము మరియు నిర్ధారణ షరతులు, ప్రాసెసింగ్, మంజూరు అధికారమిచ్చుట మరియు బట్వాడా, విహిత నియమములచే నిర్వహించబడవలెను.

సంస్థాగత ఏర్పాట్లు.

8. (1) ఈ చట్టము క్రింద ఏపిజిపిఎస్ చందాదారుల ప్రయోజనముల యొక్క రిజిష్ట్రేషను, ప్రాసెసింగ్, మంజూరు, అధికారమిచ్చుట మరియు బట్వాడాకు సంబంధించిన ప్రాధికారులు నియమముల క్రింద విహితపరచబడవలెను.

(2) ఏపిజిపిఎస్ చందాదారుల కొరకు రికార్డులను భద్రపరచుట, అకౌంటింగ్, పాలన మరియు వ్యథ నివారణకు సంబంధించిన పనులను నిర్వర్తించుటకుగాను ప్రభుత్వము ఒక అధికారిని నియమించవలెను, దీనికి సంబంధించిన సవివరమైన ప్రక్రియలు మరియు కార్యవిధానములు నియమములలో విహితపరచబడవలెను.

## అధ్యాయము-III

## వివిధములు

నియమములను చేయుటకు అధికారము.

9. (1) ఈ చట్టములోని నిబంధనలకు లోబడి ప్రభుత్వము, అధికారిక గెజెటులో అధిసూచన ద్వారా ఈ చట్టములోని ప్రయోజనమును సాధించుటకై ఏపిజిపిఎస్ కార్యకలాప నిర్వహణను వివరిస్తూ నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకముగా మరియు పైన తెలియజేసిన అధికారము యొక్క సాధారణ వ్యాపకతకు భంగము లేకుండాను అట్టి నియమములు ఏపిజిపిఎస్‌కు నిర్దేశించి ఈ క్రింది అన్ని లేదా ఏవేని మరియు పరిమితించబడిన విషయముల కొరకు నిబంధించవచ్చును, అవేవనగా,-

(ఎ) అర్హత సర్వీసును లెక్కించుటకు సంబంధించి షరతులు,

(బి) మరణముతో సహా వివిధ పదవీ విరమణ పరిస్థితులను మరియు దానికి చెందిన అర్హతలను నియంత్రించే షరతులు,

(సి) వార్షిక మొత్తము ప్రణాళిక కొనుగోలు చేయుటకు నియంత్రించే షరతులు,

(డి) టాప్-అప్ భాగ సమాప్తి,

(ఇ) పదవీ విరమణ తరువాత ఉపాధి,

(ఎఫ్) భవిష్యత్తులో సత్ ప్రవర్తనకు లోబడి టాప్-అప్ భాగము,

(జి) టాప్-అప్ భాగమును నిలిపివేయుట లేదా ఉపసంహరించుట,

(హెచ్) ఏపిజిపిఎస్ చందాదారుల కొరకు వ్యథ నివారణ యంత్రాంగము.

10. (1) ఈ చట్టపు నిబంధనలను అమలుచేయుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, అధికారిక గెజెటులో ప్రచురించిన ఉత్తరువు ద్వారా, ఈ చట్టపు నిబంధనలకు అసంగతము కాకుండా అట్టి చిక్కును తొలగించుటకు అవసరమని లేదా ఉపయుక్తమని తోచునట్టి నిబంధనలను చేయవచ్చును. చిక్కులను తొలగించుటకు అధికారము.

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింద అట్టి ఉత్తరువు ఏదియు ఈ చట్టము ప్రారంభము నుండి మూడు (3) సంవత్సరముల కాలావధి ముగిసిన పిమ్మట చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతియొక ఉత్తరువును అది చేయబడిన తరువాత వీలైనంత త్వరగా రాష్ట్ర శాసనమండలి సమక్షమున ఉంచవలెను.

## ఉద్దేశాలు – కారణాలు

ఆంధ్రప్రదేశ్ హామీ పింఛను విధానమును (ఏపిజిపిఎస్) అమలు చేయుటకు మరియు ఇతర విషయములతో పాటు రాష్ట్ర శాసనమండలిలో బిల్లును ప్రవేశపెట్టుటకుగాను మంత్రిమండలి, 2023 జూన్ 7వ తేదీన మండలి తీర్మానము నెంబరు 198/2023 ద్వారా తీర్మానము చేసినది.

చందా పింఛను పథకమును పునరీక్షించవలసినదిగాను మరియు పాత పింఛను పథకము కొరకు డిమాండ్లను పరిశీలించవలసినదిగాను రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు దీర్ఘకాలంగా కోరుతున్నారు.

ఈ చట్టముచే నియంత్రించబడిన లక్షల మంది ఉద్యోగులకు వర్తింపచేయదగు పింఛనుకు సంబంధించిన విషయాంశం అయినందున స్టేక్ హోల్డర్లందరితో వివిధ స్థాయిలలో అనేక సంప్రదింపుల తరువాత ఏపిజిపిఎస్‌ను రూపొందించినందున, మంత్రిమండలి 2023 జూన్ 7వ తేదీన చేసిన తీర్మానమును మరియు తదుపరి ఆమోదించిన తీర్మానములు అమలుచేయుటలో గల విషయాంశంపై స్పష్టతను పొందుటకుగాను ఈ విషయమునకు సత్వర తీర్మానము అవసరమై ఉన్నది.

ఈ బిల్లు పై నిర్ణయములను అమలుపరచుటకు ఉద్దేశించినది.

బుగ్గన రాజేంద్రనాథ్
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి,
శిక్షణ మరియు శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి

## ఆర్థిక వివరణ

2040 నాటికి రూ.2,500/- కోట్ల (దాదాపు) అంచనా వేయబడిన ఆర్థిక భారముగా ఉండదగు ఆంధ్రప్రదేశ్ హామీ పింఛను విధాన బిల్లు, 2023ను తీసుకురావాలని ప్రతిపాదించడమైనది. అయితే ఆర్థిక భారము అనిశ్చితముగా ఉండి మరియు ఇతర మార్పుచెందే కారకాలలో ప్రబలమైన మార్కెట్ స్థితిగతులు, మూలనిధిపై రాబడి, వేతన పెరుగుదల రేటు, ఉద్యోగ పదవీ విరమణలు మొదలగు వాటి ఆధారంగా వ్యత్యాసములు ఉండవచ్చును.

బుగ్గన రాజేంద్రనాథ్

ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి,

శిక్షణ మరియు శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(3), 2(17), 2(18), 4(4), 5(1), 5(2), 6(3), 6(4), 6(5), 7(2), 8(1), 8(2) మరియు 9(1)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినది. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

బుగ్గన రాజేంద్రనాథ్
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి,
శిక్షణ మరియు శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ హామీ పింఛను విధాన బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బుగ్గన రాజేంద్రనాథ్
ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి,
శిక్షణ మరియు శాసనసభ వ్యవహారముల శాఖ మంత్రి.

డా. పి.పి.కె. రామాచార్యులు,
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.